# మానవ చకోరాలు

—వాణి

బుడిపంతులురావు పరధ్యానంగా నడుస్తున్నాడు. పెద్దచెరువుదగ్గరకి వచ్చేప్పటికి జమ్ముగ దోమలగుంపు మీదకు విరుచుకుపడిందిపరధ్యానంతోనడుస్తున్న అతనుఒకానొక మంత్రిపుంగవుడు వస్తుండని చెప్పిన మహాప్రళయంకాదు కదా అనుకున్నాడు- కాదు దోమల గుంపు అనుకున్నాడు మరలమనస్సులో.

సమ్మె పేరుతో కాలేజీలకి-స్కూళ్ళకి ఎగనామంపెట్టి తెరచివున్న దుకాణాలను విద్యాసంస్థల్ని మూయించడానికి గుంపుగా బయలుదేరిన భావి పౌరులలో దోమలగుంపు ఆత్రోవవెంబడి వెళ్ళే వాళ్ళపై దాడి చేస్తున్నాయి.

ఆకలితో మలమలమాడుతూ- . అలమటిస్తూ ఆవేదనగా- ఆందోళనగా అరుస్తున్న పేదవాడిలా రైల్‌బండ్లు కూస్తున్నకూతలు కర్ణపుటాల్ని బ్రద్ధలు చేస్తున్నాయి

ఇవేవీ పట్టించుకోకుండా యాంత్రికముగా నడుస్తున్నాడాయన.

ఓఎయిడెడ్ స్కూల్లో టీచర్‌గా ఉద్యోగంచేస్తూ మూడునెలల బట్టీ జీతానికి నోచుకోని దురదృష్టవంతుడతను. ఎయిడెడ్ పాఠశాలలంటే ప్రభుత్వానికి అధికార్లకి డబ్బువిషయంలోనూ సదుపాయాలు వర్తింపచేసే విషయములోనూ చిన్నచూపే. అయితే ఎయిడెడ్ విద్యాసంస్థల్లో చదువుసంధ్యలుబాగుంటాయని వారేఅంగీకరిస్తారు. అయితేమిగతావిద్యాసంస్థలకి సదుపాయాలు వర్తింపచేసిన చాలానెలలకి సంవత్సరాలకి కానీ ఈ సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ప్రభుత్వకంటికి ఆనడు.

నేడు ఉపాధ్యాయుల బ్రతుకు నల్లేరు మీద నడకలా- పల్లేరుకాయల మీదపడకలా తయారయింది. కొంతమంది ఉపాధ్యాయులుజీతాలు అందక బాధలనుభవిస్తూఉంటే మరికొంతమంది ఈబదిలీలతో,ఎలక్షన్లనుండి జనాభాలెక్కలవరకు అన్నిసమస్యలతో సతమతమవుతూ మనశ్శాంతికరువయి జీవచ్ఛవాల్లా జీవితాలు వెళ్ళబుస్తున్నారు.

పొదుపు పేరుతో ఉపాధ్యాయుల-

చిరు ఉద్యోగస్తుల జీవితాలతో ఆటలాడుకుంటున్నది ప్రభుత్వం అనిపిస్తుంది రావుకి ఒక్కొక్కసారి. విలాసవంతమైన జీవితాలు గడుపుతున్న మంత్రుల దగ్గర ఈ పొదుపు మంత్రం అమలు జరిగేటట్టు చూడకూడదూ? అని అనిపిస్తుంది. అనవసర ఖర్చులకి అధికంగా ఖర్చు పెడుతున్న పాలకులకి వీళ్ళు కనిపించారు పులికి చిక్కిన మేకల్లా అనుకుంటాడాయన.

ఉన్న సిబ్బందికే సక్రమంగా జీతాలు అందకుండా వున్న ఈ తరుణంలో కొత్త కొత్త విద్యా సంస్థలకి ప్రారంభోత్సవాలు జరగడం హాస్యాస్పదంగా అనిపించేది రావుకి.

నెలల తరబడి గ్రాంటు రాక జీతానికి నోచుకోని రావుగుండెల్లో మంటలు. ఆకలి మంటలుఆరని మంటలు పెనుతుఫానులు ఆమంటలకిసర్వంఆహూతిఅయిపోతుంది.. పెనుతుఫానికి సర్వం నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకుపోతుంది

ఒకటి- రెండు రోజులంటే ఎవరేనా అప్పు లిస్తారు. అరువు లిస్తారు. నెలలకి నెలలు జీతాలు రాక బాధపడుతుంటే ఎవరు అప్పులిస్తారు? ఎవరు అరువు లిస్తారు? మంచినీళ్ళు త్రాగి పస్తులు పడుకోండి అని తన కుటుంబానికి గీతోపదేశం చేశాడతను. పసిపిల్లి

## షాక్ ట్రీట్ మెంట్

చెప్పకుండానే మేలు చేయడం
గొప్ప విషయం నిజంగా!
చెప్పి చేసినా పర్వా లేదు
చెప్పుకో తగిన విషయమే
చెప్పనూ చెప్పక
చెయ్యనూ చెయ్యక పోతే
చెప్పుకోవాల్సిందే మీ వుండదు.
చెప్పుకుంటూ పోవడమె తప్ప
చెయ్యడం తెలియని మోసగాళ్ళకు
ఎప్పుడో ఎవరో యిస్తారు "షాక్ ట్రీట మెంట"
మళ్ళీజన్మలో యివ్వకుండా ఏస్టేట్ మెంటే!

-మహబూబ్ కమల్

నుండి పెద్దవాళ్ళ వరకూ ఆ పనే చేస్తున్నారు. పసిపిల్లల్ని తలుచుకోగానే అతని గుండెల్లో సన్నటి బాధ. కళ్ళల్లో ఆవేదన వల్ల కలిగిన నీటితెర తళుక్కుమంది.

ఈ మధ్యతరగతి కుటుంబీకుల స్థితే అంత. పేదవాడిలా చేయిజాచియాచించి జీవించలేడు. ధనవంతుడిలా తిన్నది అరక్క తేన్పుల్తో చీకు- చింతలేని బ్రతుకు బ్రతకలేదు. సభ్యత అనే తెర చాటున పేదవాడిలా జీవించలేక- ధనవంతుడిలా తన అస్తిత్వాన్ని చాటుకోలేక మూగగా బాధ ననుభవిస్తాడు- ఈ మధ్యతరగతి మనిషి.

చదువూసంధ్యలుమాని జులాయిగా తిరుగుతున్న కొడుకులుగల మధ్యతరగతి కన్నతండ్రి మనస్సులా రావు గుండెల్లో ఆవేశం-ఆవేదన

బాధలలోకెల్లా గొప్పబాధ క్షుద్బాధ. ఈబాధకి మానవుడు ఓర్చుకోలేడు. ఈ బాధ అనుభవించేసమయములో అతను వివేకంజ్ఞానంకోల్పోయి అవివేకిలాప్రవర్తిస్తాడు. ఒళ్ళుకొవ్వెక్కి- తిన్నది అరక్కుండా తేన్పులతోబాధపడేవారు కొందరయితే పూటకి గతిలేక ఆకలి దప్పులతో అలమటిస్తున్న అభాగ్యజీవులు మరికొందరు. నాలుగునెలలనుండి జీతానికి నోచుకోని బండబారినబ్రతుకు బ్రతుకుతున్న అభాగ్యజీవి బడిపంతులు జీవితం ఎలాఉందో వేరేచెప్పాలా?

గాలితీసివేసిన బెలూన్లలావున్న కడుపులతో- నీరసముతో వడలిపోయిన శరీరాలు, ముక్కుదండిన ప్రాణాలునిలుపుకున్న ఎముకలగూళ్ళు ఆరుగురు అతని కళ్ళెదుట గిర్రున తిరుగుతున్నారు- వాళ్ళెవరోకాదు అతని ముసలి తల్లి- భార్యా- నల్గురు పిల్లలు.

ఆఎముకలగూళ్ళు జ్ఞప్తికి రాగానే నూతిలోనీరూరినట్లు ఆతనికళ్ళల్లో కన్నీరువూరింది చేతిరుమాలతోవుబికివస్తున్న కన్నీరు తుడుచుకుని ముందుకడుగువేస్తున్నాడతను.

ఆకలిలేకుండా మాత్రలు కనిబెడుతున్నారట. మనదేశంలోకూడా తొందరగా ఆమాత్రలు మార్కెట్‌లోకి వస్తే ఎంత బాగుండును? రావు ఆలోచన,

నల్లడబ్బును తెల్లడబ్బుగా మార్చుకోడానికి పెద్దమనుష్యులు ఆ డబ్బు వెచ్చించి కట్టించిన సౌధాలు ఠీవీగా- దర్జాగా అశోకవృక్షాలలో తల పైకెత్తి చూచేటట్టున్నాయి.

చందాలుపేరుతో డబ్బులు దండుకుంటున్న బ్రతుకుతెరువు తెలిసినకొంతమంది అవకాశవాదుల్లా పోలీసులు రోడ్ల మీదవున్న దుకాణాలపైదాడిచేసిడబ్బులు గుంజుకుంటున్నారు.

బొమ్మలకొలువులాగ అందంగా పేర్చబడిన షాపులుఆకాశంలో తారల్లా మెరుస్తున్నాయి. ఆషాపుల్ని అంటిపెట్టుకుని వున్న బట్టల దుకాణాలు తారకల మధ్య చంద్రుడిలా వెలుగొందుతున్నాయి. బట్టలషాపులో షోకేసులో వుంచిన అతివ బొమ్మ అమృతంపంచడానికి దివినుండి భువికేతెంచిన మోహి

నిలా వుంది. ఆ బొమ్మ చేతిలోవున్న హేం డుబ్యాగు అమృతభాండంలా అగుపడుతోంది.

ఆ బొమ్మకి కట్టిన దగదగా మెరిసిపోతున్న చీరవంక అమృతంకొరకు ఆత్రతగా ఎదురుచూస్తున్న దేవదానవులా చీరకొనే తాహతులేకపోయినా చూసయినా తృప్తిపడ్డామన్నమనస్తత్వం గలవాళ్ళు తనివితీరా చూస్తున్నారు.

రావుకి మరల ఇల్లు స్మృతి పథంలో మెలిగింది. ఎముకలగూళ్ళుఅతనినేత్రాల ఎదుట తిరిగి గిర్రున తిరుగుతున్నారు. "నాన్నా! ఆకలి" అంటూ తన నలుగురి పిల్లల ఏడుపు చెట్టంత ప్రయోజకులైవ యోగ్యులయిన కొడుకుల్ని పోగొట్టుకుని విలపిస్తున్న తల్లిదండ్రులహృదయవిదారకమైన రోదనలా వుంది.

మమ్మల్ని ఇంకా ఎన్నాళ్ళు పస్తుల్తో మాడుస్తారు? పస్తుల్తో మాడ్చడం న్యాయమేనా? అక్కసు—ఆవేదనగా కోపం వేడుకోలు మిళితమైన భావాలతో భార్య రూపం అతని కళ్ళెదుట నిలిచింది.

తనకి మాత్రం వాళ్ళని పస్తులతో మాడ్చడం ఇష్టమా! సరదాయా? ఆఖరికి అగ్నిసాక్షిగా పెళ్ళాడిన దానికి జన్మనిచ్చినతల్లికి రక్తం పంచుకుని పుట్టిన బిడ్డలకి కడుపునిండా పట్టెడన్నం పెట్టలేకపోతున్నానే అనే క్షోభ అతని నరనరాల్లో వ్యాపించి వుంది,

పాకవిలాసుల దగ్గర ఆకలిబాధను తీర్చుకుంటున్నారు కొందరు, పారవేయబోయే ఎంగిలాకులకోసం పదవులు ఎవరికి మొదట వస్తాయో అని ఆత్రుతతో ఎదురుచూస్తూ ముందుకు ఒక్కసారి వురకబోతున్న రాజకీయ నాయకుల్లా రెండు కుక్కలు నాలుకలు పైకిపెట్టి చొంగకారుస్తూ చూస్తున్నాయి.

పారవేసిన ఎంగిలాకులు కుక్కలకి అందకుండా ముష్టికుర్రాళ్ళు ఆ ఆకులను ఆప్యాయంగా-ఇష్టంగా నాకుతున్నారు. ఆకలి ఏదో విధంగా తీర్చుకోవాలన్న కాంక్ష-ఆత్రుత వారినయనాల్లో ప్రస్ఫుటమవుతోంది.

వారిని చూడగానే రావుకి తన సంతానం కనుసన్నల్లో మెదిలారు. మరోరోజు పస్తు పడుకుంటే ఈ ముష్టి కుర్రాళ్ళ మాదిరే ఎంగిలాకులపై తన పిల్లలు కూడా ఎగబడ్తారేమో" అతిభయంకరమైనఆలోచన వచ్చిందాయనకి.

రేడియోలో నుండి ఓ మంత్రిపుంగవుడి ప్రసంగం వినవస్తోంది. దాని సారాంశమేమిటంటే "విద్యార్థులు భావి పౌరులు. నేటి విద్యార్థులలో క్రమశిక్షణ నశించింది. వారి కర్తవ్యాన్ని వారు మరచి విధ్వంసకచర్యలకి పూనుకుంటున్న విషయం కలవరం కలగచేస్తోంది. వారిలో క్రమశిక్షణ పోవడానికిబాధ్యులు ఉపాధ్యాయులు. సమాజానికి వెన్నెముకవంటివారు ఉపాధ్యాయులు. విద్యార్థులను సక్రమమయిన మార్గంలో పెట్టే బాధ్యత వారిమీద వుంది...."ఇలాసాగుతోంది ఆ ప్రసంగం

సక్రమంగా జీతాలు చెల్లించడానికి ఉపాధ్యాయుడు కంటికికానడంలేదు. ఆక

లితో మలమలమాడుతూ బక్కపేగులతో పాఠశాలకివెళ్ళి గొంతు చించుకుని అరిచిననాడుకూడా అతను పైవారి దృష్టిలో పడలేదు. ఈనాడు విద్యార్థులతో క్రమశిక్షణ లోపానికి కారకులు ఉపాధ్యాయులా కనిపిస్తున్నారా. కసిగా అనుకున్నాడు రావు మనస్సులో.

ఆ మంత్రి పుంగవుని ప్రసంగం తరువాత సమాజంలో పరిపాలకులు ప్రజలకి కలిగించిన సౌకర్యాల గురించి ఏకరువుపెడ్తున్నారు అ చెప్తున్నఒక్క సౌకర్యముకూడా ప్రజలకిఅందలేదన్నది జగమెరిగిన సత్యం. అయితే అబద్ధాలెందుకో?

మానవ జీవితమే అబద్ధాలపుట్ట. జీవితంలో తనకి తెలిసి అయినా- తెలియకుండా పొరపాటునయినా అబద్ధంఆడని మనిషి వుండడు అబద్ధం ఆడడానికి కూడా సమయం సందర్భం వున్నది. అ స్తమానం చీటికి-మాటికీ అబద్ధం ఆడడంకూడా అంతమంచిదికాదు. మనం ఆడిన అబద్ధం ఎదుటివాడి జీవితంపై దెబ్బతీసేదై వుండకూడదు.

యాంత్రికంగా రావు కాళ్లు పార్కువేపు దారితీసాయి. అలవాటు చొప్పున ఇంటి ముఖం పట్టిన పశువు మాదిరి అతను పార్కుచేరుకున్నాడు. జనం చాలామంది వచ్చారు. "ఆఁ మీటింగులో ఏఁచెప్తారు? వారి పార్టీ గొప్పదనం- ఎదుటి పార్టీనివిమర్శించడమే కదా అని కొంతమంది వచ్చినవారిలోకొంతమంది జారుకుంటున్నారు. పార్టీకి-పదవికి రిజైనుచేసిన మంత్రి పుంగవుడు వస్తే డట. ఏఁ చెప్తాడో?" అనికుతూహలం కొద్ది చాలామంది వచ్చారు. అక్కడ వచ్చిన జనాలు బెల్లంమీదవాలిన ఈగల్లా వున్నారు. పార్కు గేటుకి కొద్ది దూరములో జూదగాళ్లున్నారు

ఒకటికి,ఒకటి, ఐదుకిఐదు, పదికిపది రూపాయలు బొమ్మవస్తే [illegible]ఇస్తానంటూ ఒకగుడ్డమీద రెండుఅంకెలముక్కలను ఒక బొమ్మముక్కను ఇట్నించిటూ- అట్నించిటూ మాటికి మారుస్తున్నాడు, వాడితాలూకా మనుష్యులే వాడిచుట్టూ వుండి పైవాళ్ళకి డబ్బు వస్తుందనిభ్రమ కలగచేసేలా "అయితేనేను ఈ ముక్కమీద డబ్బుపెడుతున్నాను-అంటూ మూడు ముక్కల్లో ఒకదాని మీద డబ్బుంచుతున్నాడు. త్రిప్పిచూస్తేబొమ్మ ఎంత డబ్బుంవుంచేదోఅంతకంత (తాత్కాలికంగా మాత్రమే) ఇస్తున్నాడు పందెంకాసిన వాడికి ఇలా భ్రమ లిగించి చుట్టూ చేరిన వారినికూడా ఊబిలోకి దింపడానికిప్రయత్నిస్తున్నారు. అజూదగాడిమనుష్యులు.

ఓనాయుడు దొరికాడు వాళ్ళకి "నాయుడు గారూకాయండీ" అంటూ పద్మవ్యూహంలో అభిమన్యుడి చుట్టూ ముట్టిన కౌరవయోధుల్లా చుట్టుముట్టారు. పాపం ఆనాయుడ్ని వుత్తచేతులతోకాని పంపరా యమకింకర్లు జాలిగా నాయుడు వేపుచూస్తూ అనుకున్నాడు రావు మనస్సులో

కష్టపడకుండా డబ్బు గడించే విధానికి అలవాటు పడిపోయారు ఇలాంటి

వ్యక్తులు తప్పుచేస్తున్నాము మోసపుచ్చుతున్నామన్న తలంపు రానేరాదు వాళ్ళకి. కొత్త సినిమా వస్తే మనుష్యుల నెత్తిమీద కూడా అడుగులు వేసుకుంటూపోయి టిక్కెట్లుసంపాదించి నాలుగురెట్ల ధరకి అటిక్కెట్లని అమ్ముకుని జీవితం సాగిస్తున్న వీరులు, సినిమాహాలు సిబ్బంది వీరికి లాంచీలుంటాయా. మనిషికి ఒక టిక్కెట్ అని బోర్డువుంటుంది కాని ఇలాంటి వాళ్ళకి ఒక్కళ్ళకి పదేసి టిక్కెట్లే నాలభిస్తాయి. లాభంలో సగం వాటాసినిమా టిక్కెట్లు ఇచ్చినవాళ్ళకుంటుంది. పేకముక్కల్లో కొందరుపట్టాలు పెట్టికొందరు తాడాటతోకొందరుమోసం చేసి ఎదుటివాడి దగ్గర డబ్బుగుంజి జీవితం సాగిస్తారు. అంత ఓపికలేని వాళ్ళు సునాయాసంగా ఎదుటి వాళ్ళపర్సులు- నగలూ కొట్టేసిపిక్ పాకెట్ గాళ్ళగాచలామణీఅవుతారు.

"పుండాకోరు నాకొడకల్లారా! ఏం చేస్తున్నారా?" ఓపోలీసుజవానుఅక్కడికి హాజరయినాడు. అతన్నిచూడగానే ఆ జూదగాళ్ల నాయుడు దగ్గరడబ్బంతాగుంజేసి వాడిముఖాన్ని వాడ్నివదిలేసి వెళ్ళి

పరీక్షతప్పినవిద్యార్థి మాదిరినాయుడు ముఖంలో విచారం అలుముకుంది. అక్కడినుండి వెళ్ళిపోయాడు అధికారిని చూడగానే వినయంగా చేతులు కట్టుకుని నిలబడ్డపేపక జనాల్లో ఆపోలీసుజవాను దగ్గర ఆపుండాకోర్లు అనిపిలవబడేజూదగాళ్లచేతులుకట్టుకుని నిలబడ్డారు

మానేస్తామా? ఒక్కపావుగంట పోయినా కరండి! అంటూ పులిని చూసిభయపడుతున్న మేకల్లా వినయంగా సమాధానం ఇస్తున్నారు వాడు. "పది నిమిషాల్లోవసాను."తనిదర్పాన్ని వెల్లడి చేస్తూ— మీసం దువ్వుకుంటూ ముందుకు సాగిపోయాడు, జవాను.

"ఏంకాలం? ఏంమనుష్యులు? రావుతనలో తాను గొణుక్కున్నాడు. ఆక్కడవుండబుద్ధి వేయలేదు. ఇంటిదారి పడ్డాడు ట్రాఫిక్ జవాను చిల్లర కొట్టు వాళ్ళ దగ్గర చేయిజాస్తున్నాడు. "వాళ్ళు ఎందుకు డబ్బులియ్యాలి? వాళ్ళదగ్గరమీరుదాచిపెట్టారా? మీరు జీతాలు తీసుకోటం లేదా? అటువంటప్పుడు మీపనిమీరు నెరవేర్చాలి ఇలా యాచించడం సిగ్గుగాలేదా? ఇలాంటివాళ్ళుండ బట్టే దేశం ఇలాఏడుస్తుంది ఓ నవయువకుడు ఆపోలీసును గట్టిగాం అడుగు తున్నాడు.

ఆయువకుడ్ని అ పోలీసు వింత మృగాన్ని చూసినట్లు వింతగా— నిర్లక్ష్యంగా చూస్తున్నాడు. లోకంతీరు తెన్ను తెలియని ఓఅమాయకుడా! నేను నీకుఓ. నగ్న సత్యాన్ని తెలియబరుస్తున్నాను వినుకో! అన్నట్లున్నాయి ఆపోలీసు జవాను చూపులు.

బ్రతుకుతెరువండీ బాబూ!"

"ఏమిటీ ఇదా బ్రతుకుతెరువు. ఇలా చేయిచాపడమా బ్రతుకుతెరువు?"


"ఏదైనా విషయం అడగదల్చుకున్నప్పుడు సరియైన రాజీవుండాలి, ఎంత

సేవా మప్పుల్ని దుయ్యబట్టడమేనా ? బలవంతపు చావులకి వాళ్ళ బంధువులే ప్రక్కకి చేరకపోయినా మేము వాళ్ళకి కాపలాకాసి దహనపర్చేవరకూ వుండాలి. మాకేంకర్మపట్టింది? మా చుట్టాలా- స్నేహితులావాళ్ళు? జీతాలు తీసుకుంటు న్నారు. అదీమీపనే అని ఎవరైనా అడ గొచ్చు అయితే మా పిల్లలు చదు వులు పాడయినా-మగవాడు ఇంటిపట్టున వుండకపోవడంతో మా ఆడది ఇంకో డితో సంబంధంపెట్టుకున్నా పట్టించుకో కుండా పగలూ-రాత్రి డ్యూటీ పేరుతో గొడ్డుచాకిరీ చేయడమేనా మాపని ? మీకు తెలియదండీ లోకం తీరుతెన్నులు- ఇంకా మనస్సు పెరగాలి- అనుభవం రావాలి. అప్పుడు మీరే మాకు పాఠం చెప్తారు. అందరూ న్యాయంగా వుంటే మేమూ అలాగే వుంటాం.

గవర్నమెంటు హాస్పటలే తీసు కోండి బెడ్ కావాలంటే డబ్బు చెల్లించ నిదే బెడ్ ఈయని డాక్టర్లు- ఇక్కడ సరియైన పరికరాలులేవు- సాయంత్రం అక్కడికిరా అంటూ తనుసాయంకాలం సమయంలో నడుపుతున్న నర్సింగు



హోమ్ పరిచయంచేస్తున్న గవర్న మెంటు డాక్టర్లు, లంచమిచ్చే వారికి, పుచ్చుకునేవారికి కఠినంగా శిక్షపడ్తుంది అని చెప్తూ ముడుపుచెల్లించనిదే కాల్చు పంపించని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలు, డబ్బులు పడితేకాని కాగితాలు సరిగా చూడని గుమస్తాలూ – అక్రమ సంపాదనతో జేబులు నింపుకొని స్థూల కాయ శరీరాన్ని కుషనుపై రేలో మోట– పంకాగాలివి అనుభవిస్తున్న అధికార్లు పర్మిట్లుసంపాదించి అన్యాయంగా ధనార్జనచేసి నల్లడబ్బుతో ఇంటి నంతానింపి పాపము బద్ధలయిన తర్వాత తేలుకుట్టిన దొంగల్లా దొరికిపోయిన పెద్దమనుషులూ ఒకరేమిటి యీ సమాజములో ఇలాంటివాళ్ళెంతమందిఉన్నారో-



ఆ పోలీసు జవాను యుద్ధభూమిలో దొరికిపోయిన అరునుడికి గీతోపదేశంచేస్తున్న శ్రీకృష్ణపరమాత్మలా వున్నాడు-

అతడు చెప్పేదాంట్లో అసత్యమే లేదు। సమాజములో అతను చెప్పినట్లే జరుగుతూఉంటే కాదని ఖండించేశక్తిఆ యువకుడికి లేకపోయింది- తప్పుచేసిన దొంగలా తలవంచుకుని ముందుకు సాగిపోతున్నాడు

ఇంటివేపు అడుగువేస్తున్నవాడల్లా రావు ఠక్కున ఆగిపోయాడు-

అతడి చుట్టూరా అశాంతి రాజ్యము చేస్తున్న యిల్లు, ఆరు ఎముకలగూళ్ళు కనిపించాయి అతడి మనస్సు కుంచించుకుపోయింది। ముందుకు వెడ్తున్న, వాడల్లా వెనక్కి వచ్చాడు-

సామాన్యముగా మానవుడు అశాంతి వాతావరణమునుండిపారిపోయి ప్రశాంత వాతావరణమునకు దగ్గరగా రావడానికి ప్రయత్నము చేస్తుంటాడు. ఇల్లే ఇలలో స్వర్గము కొందరికయితే అఇంటి వాతావరణమే నరకము కొందరికి।

ఇలాంటి వ్యక్తులు ఆ వాతావరణం నుండి తప్పుకుని తిరగడం ప్రయత్నిస్తారు,

భూమిగుండ్రముగా ఉందోలేదో కనుక్కోవడానికి బయల్దేరిన స్థలముకే వచ్చిన శాస్త్రవేత్తమాధిరిగా పార్కు గేట్ దగ్గరకు వచ్చాడతను।

మంత్రి పుంగవుడి ప్రసంగముఆరంభమైంది యాస పదజాలముతో రెండర్థాల ధ్వనించే ధోరణిలో మాట్లాడుతున్నాడు। ఉండుండిఆవేశముతో వూగుతూ మాట్లాడుతున్నాడు। అతడి తీరుచూసి కొంతమంది ముసిముసినవ్వుతున్నారు

మాటనిలబెట్టకోలేనీ ఆ నాయకుడ్ని రిజైన్ చేయమనీ జనాలంతా గోలపెడుతున్నారు। ఆనాయకుడి ముఖం కోపముతో అరుణిమదాల్చినది।

“మీరు రిజైన్ చేయమన్నంతమాత్రమున మీమాటపైన నడచుకుంటూ నేను. మాకు పైనుండి ఆర్డర్స్ రావాలి, తప్పుకుంటాను” మీరెవరూ అన్న నిర్లక్ష్య ధోరణితో మాట్లాడుతున్నాడు.


ఓట్లకోసం నానారకాలకాళ్ళను పట్టుకునే ఆనాయకుడు పదవి వచ్చిన తరువాత అలా మాట్లాడటం జనాలకు ముఖ్యముగా నవయువకులకు కోపం తెప్పించినది।

ఆవేశంతో వున్న యువకులు“దిగాలి దిగాలి ..” అని రెచ్చిపోయి నినాదాలివ్వడం ఆరంభించారు. పాపం ఆ ప్రజాసేవకుడు చెప్పదలచుకున్నదేంటో చెప్పకుండానే కూర్చోవలసివచ్చింది.

పోలీసులు- పార్టీ కార్యకర్తలని చెప్పుకుంటున్న రౌడీమూకలు యువకుల మీద విరుచుకుపడగా నానారభస జరుగుతోంది ఆ ప్రాంతంలో, రాను రాను పరిస్థితి కుక్కలు పీకిన విస్తరిలా తయారయింది రావు అక్కడ వుండకుండా ముందుకు నడిచాడు.

మహాత్మాగాంధీ రోడ్డు- దేవాలయం రోడ్డు కలిసిన చోటుకి వచ్చాడాయన అడుగుల్లో అడుగు వేసుకుంటూ అక్కడ ఎదురుగా కిళ్ళీ దుకాణం. ఆ దుకాణ




22 C.T. GOLD COVERED
PHONE-991.
NAVEENA
JEWELLERY
GUARANTEED
SEVERAL YEARS
Litho.K
NAVEENA GOLD COVERING WORKS
MACHILIPATNAM-521001

నీలాటి ఉత్తమురాలు నా కథ వింటానంటే నా ఆనందానికిఅవధులు లేకుండా పోతున్నాయి" అంటూ చెప్పసాగింది.

"మాది అతిసామాన్య కుటుంబం. మా నాన్నగారు హైస్కూలుటీచరుగా పనిచేసేవారు. మా అన్నయ్య, నేను ఇద్దరమే అవటంవలన మమ్మల్నిఅల్లారు ముద్దుగా పెంచారు. ఎన్ని కష్టాలనైనా మా అమ్మా-నాన్న భరించేవారే కాని మా కసలు కష్టమంటే, దుఃఖమంటే ఏమిటో గూడా తెలియనిచ్చేవారుకాదు. ఆ వచ్చే జీతంతో ఎంతో పొందికగా ఇల్లు గడుపుతూ మాకు చదువులు చెప్పించటం మొదలుపెట్టారు. తనలాగా తనపిల్లలు టీచర్లు కాకూడదని ఇంకాఉన్నతమయిన విద్యావంతులు కావాలని ఎన్నో కలలు కనేవారు. కాని వారిఆశనిరాశే అయింది జబ్బుతో మంచానపడ్డాడు.

దానితో అన్నయ్య చదువును బి.ఎ తోనే ఆపివేయవలసి వచ్చింది. నాన్నగారి స్నేహితుడు ఒకరు మా పరిస్థితుల నర్థం చేసుకొనిఅన్నయ్యకు తనకంపెనీలోనే ఉద్యోగం యిచ్చారు. నాకా సంవత్సరంలో ఇంటర్ అయిపోయింది. అన్నయ్య కొచ్చే జీతంఇంటిఖర్చులకే చాలెదికాదు. డాక్టర్ నాన్నగార్కి టిబి అని తేల్చారు: దానితో మా అమ్మమరీ దిగులు పడిపోయింది. చివరికి డాక్టర్ నాన్నగారు ఎక్కువరోజులు బ్రతకరని తేల్చారు. అమ్మా, నాన్నఇద్దరూ తాము బ్రతికుండగానే మాఇద్దరి పెళ్ళి చూడాలని ఎంతో ఆరాట పడ్డారు. అన్నయ్య శాంత అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. కట్నం తీసుకోలేదుకూడ- అందరూ అన్నయ్య లాంటి ఉత్తములుండరు కాబట్టి నా పెళ్ళిచేయటానికి కట్నం ఇచ్చేందుకు డబ్బులేక ప్రయత్నాలు మానుకున్నారు. ఉద్యోగంచేసి సంపాదించి ఎలాగయినా నాపెళ్ళిచేస్తానని అన్నయ్యనాన్నగార్కి వాగ్దానం చేశాడు. నాన్నగారు నాచేయి అన్నయ్య చేతిలో ఉంచి ఇక భారమంతా నీదేనని ప్రశాంతంగా కన్నుమూశారునాన్నగారు పోయిన వారంరోజులకే అమ్మ కూడా మమల్ని విడిచి వెళ్ళిపోయింది. అంటూ ఊపిరిపీల్చుకొని కళ్ళు తుడుచుకొనిమరీ చెప్పటం మొదలుపెట్టింది శారద.

"నాన్నగారుపోయిన నెలరోజులకల్లా అప్పుల వాళ్లు ఇంటిచుట్టు తిరిగటం మొదలుపెట్టారు. దానితో మావదినవిసుక్కుంటూ ఉండేది తన దురదృష్టం. కొద్ది ఈ పాడు కొంపలోకి వచ్చిపడ్డానని గొణుక్కుంటుండేది. అన్నయ్య శాంతంగా నీతివచనాలు ఎన్ని చెప్పినా ఆమెచెవులకు సోకేవికావు. రోజూ ఒకసారైనా అన్నయ్యతో పోట్లాడుతుండేది. ఏమీ సాధించలేక అన్నయ్య ఎన్నిచెప్పినా వినిపించుకోక చివరకు పుట్టింటికి వెళ్ళిపోయింది. ఏ తల్లిదండ్రులు మాత్రం ఎన్నాళ్ళని పెళ్ళయిన ఆడపిల్లలను పుట్టింటి వద్ద ఉంచుకుంటారు. అఖరికి ఒకరోజున తమకుమా రె వచ్చేసిన కారణం తెలుసుకొని వెంటనే తీసుకువచ్చి దిగబెట్టివెళ్ళారు.అన్నయ్య